ప్రకాశం జిల్లా తేది:16.12.2024

దేవాలయాలలో చోరిలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు, రూ 15, 50,000/- విలువ కలిగిన సొత్తును స్వాధీనం చేసుకున్న ప్రకాశం పోలీసులు.

కేసుల్లో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A R దామోదర్ ఐ.పి.యస్ గారు.

*Cr. No. 21/2024 U/s 457, 380 IPC నాగులుప్పల పాడు PS*
*Cr. No.129/2024 U/S 331 (4), 305 BNS నాగులుప్పల పాడు PS*

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి స్వీయ పర్యవేక్షణలో, ఒంగోలు ఎస్‌డిపిఓ శ్రీ రాయపాటి శ్రీనివాస రావు గారి నిర్దేశంలో, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు మరియు వారి సిబ్బంది అయిన నాగులుప్పల పాడు ఎస్సై బి.శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది HC 599 ఎస్‌వి కిశోర్ బాబు, PC 450 పి రాఘవులు, PC 3650 డి లక్ష్మి నారాయణ, PC 3628 డి. తిరుపతిరెడ్డి, HG 433 పి మణికంఠ ల సహాయంతో ఈ క్రింది తెలియజేసిన నేరస్తుల్ని పట్టుకొని, వారిని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీకాంత్ బాబు గారు అరెస్ట్ చేయడమైనది.

అరెస్ట్ కాబడిన ముద్దాయి పేరు: కాకినాడ కృష్ణరావు @ రామకృష్ణ,తండ్రి ఆదినారాయణ,68 సం, విస్వబ్రహ్మన, సీతంపేట గ్రామము మరియు మండలం, శ్రీకాకుళం జిల్లా.

అరెస్ట్ చేసిన తేదీ మరియుస్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:-
ది 24.11.2024 న 1. సవర సిపన్న@ రవి తండ్రి ఈశ్వ @ ఈశ్వర్, శ్రీకాకుళం జిల్లా, 2. సవర బొగేష్ తండ్రి మంగయ్య, శ్రీకాకుళం జిల్లా 3. బత్తిని శ్రీకాంత్, తండ్రి యాదగిరిమేదక్ జిల్లా అను ముద్దాయిలను అరెస్టు చేసి స్పెషల్ JFCM ఎక్సైజ్ కోర్టు ఒంగోలు వద్ద హాజరు పెట్టగా వారు ప్రస్తుతం ఒంగోలు జిల్లా జైలు నందున్నారు. వారి యొక్క ఓప్పోకోలునామా ప్రకారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలములో గల చదలవాడ, B నిడమానూరు గ్రామములోని రఘు నాయక స్వామి మరియు సాయి బాబా దేవాలయాలలో జరిగిన దొంగతనము కేసులలో దొంగ సొత్తు స్వీకరించన కాకినాడ కృష్ణరావు అను నతని ఈ రోజు అరెస్టు చేయడమైనది.

తేదీ 15.12.2024 న 23.50 గంటలకు కాకినాడ కృష్ణరావు శ్రీకాకుళం నుండి రైలు నంబర్ 12839 హౌరా జంక్షన్ నుండి చెన్నై సెంట్రల్ రైలు లో చెన్నై కు దొంగ సొత్తు తో వెళ్తున్నాడని సమాచారం మేరకు సదరు ముద్దాయిని అదుపులోకి తెసుకొని చదలవాడ కేసులో 5 KG ల వెండి ముద్ద మరియు 400 గ్రాముల హారతి పళ్ళెం, 4 గ్రాముల బంగారు మంగళసూత్రము B నిడమానూరు కేసులో 9 కేజి ల వెండి ముద్దను, వినాయక స్వామి వెండి విగ్రహం, దత్తాత్రేయ స్వామి విగ్రహములను మొత్తం 15 లక్షలు 50 వేలు విలువ కలిగిన షుమారు15 కేజీల వెండి, 4 గ్రాముల బంగారం ను స్వాధీనము చేసుకోవడమైనది.

నేరం జరిగిన విధానము: సవర సిపన్న@ రవి తండ్రి ఈశ్వ @ ఈశ్వర్, సవర బొగేష్ తండ్రి మంగయ్య, మరియు బత్తిని శ్రీకాంత్, తండ్రి యాదగిరి అనునతను సవర సూర్య మరియు కాకుమాని శ్రీనివాసరావు లు కలిసి రాష్ట్రంలోని దేవాలయాలు గూగుల్ మ్యాప్ ద్వారా చూసుకొని ఒక పథకం ప్రకారం గుడుల తాళాలు పగలగొట్టి, గుడులలోని బంగారము మరియు వెండి వస్తువులు దొంగిలించుకుని వెళుతూ సీసీ కెమెరాలుకు సంబంధించిన డివిఆర్ లను కూడా దొంగిలించుకుని వెళ్లిపోయి కాకినాడ కృష్ణారావు అనునతనికి అమ్మి అతను ఇచ్చిన డబ్బులను వీరు జల్సాలకు వాడుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలో ముద్దాయిలు గూగుల్ మ్యాప్ ద్వారా ది 26.01.2024 వ తేదీ రాత్రి నాగులుప్పలపాడు మండలం, చదలవాడ గ్రామంలోని శ్రీ రఘునాయక స్వామి దేవాలయానికి

వచ్చి తాళాలు పగలగొట్టి, వెండి బంగారు ఆభరణాలు మరియు సిసి కెమేరాలకు చెందిన డివిఆర్ ను దొంగిలించుకుని వెళ్ళినారు.

రెండవ నేరం: తేదీ 31.08.2024 న రాత్రి నాగులుప్పలపాడు మండలం బి నిడమానూరు గ్రామంలోని శ్రీ సాయిబాబా గుడిలో వెండి వస్తువులు దొంగిలించుకుని వెళ్ళి కాకినాడ కృష్ణారావు అనునతనికి అమ్మి అతను ఇచ్చిన డబ్బులను వీరు జల్సాలకు వాడుకున్నారు.

ఈరోజు రిసీవర్ అయిన కాకినాడ కృష్ణారావు దొంగలు ఇతనికి అమ్మిన బంగారు వెండి ఆభరణాలు తీసుకొని తన స్వగ్రామం నుండి రైలులో చెన్నై వెళ్లి అక్కడ యెక్కువ రేటుకు అమ్ముకుందామని వెళుతూ ఉండగా ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద అతనిని అరెస్టు చేసి అతని స్వాధీనంలో ఉన్న షుమారు 15  కేజీ ల వెండి మరియు 4 గ్రాముల బంగారు మంగలసూత్రాలు వాటి విలువ సుమారు 15 లక్షల 50 వేల రూపాయల విలువ గలిగిన వెండి మరియు బంగారమును ఆధీనం చేసుకోవడమైనది. అతనిని విచారించగా తనవద్దనున్న సొత్తు నాగులుప్పలపాడు మండలము లోని చదలవాడ మరియు బి. నిడమానూరు ఆలయాల్లో దొంగిలించి తనకు అమ్మినట్లు ఒప్పుకున్నాడు.

పై తెలిపిన ముద్దాయిలు రాష్ట్రములోని షుమారు 100 దేవాలయాలలో దొంగతనాలు చేసి షుమారు 300 కేజిల వెండి ఆభరణాలను దొంగిలించి రిసీవర్ అయిన కాకినాడ కృష్ణరావు కు అమ్మినారు.

అభినందనలు:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు ఈ సందర్భముగా ఒంగోలు ఎస్డిపిఓ శ్రీ రాయపాటి శ్రీనివాస రావు, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు, నాగులుప్పల పాడు  ఎస్సై బి. శ్రీకాంత్, నాగులుప్పల పాడు HC 599 ఎస్వి కిశోర్ బాబు, PC 450 పి రాఘవులు, PC 3650 డి లక్ష్మి నారాయణ, PC 3628 డి. తిరుపతిరెడ్డి, HG 433 పి మణికంఠ తదితర సిబ్బంది కి ప్రత్యేకంగా అభినందించి వారికి క్యాష్ రివార్డులను అందచేసినారు.

